# బతుకమ్మ

7 జనవరి 2024


## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



అణువంతైనా మారతారా..!!

జీవిత లక్ష్యాలు చేరాలంటే... కండల్ని కరిగించాల్సిన పని లేదు...కొండల్ని పిండి చేయాల్సిన అవసరమూ లేదు... సినిమాల్లో చెప్పినట్టు ఆశయాన్నే శ్వాసించాలన్న నియమమూ లేదు.

8

5 

చోటూ@లోకల్ షాప్

15 

కాలానికి.. సలామ్!

16 కథ..

22 జాయ సేనాపతి..



కార్వాన్ కబుర్లు

13


ఆత్మీయ వాక్యం

## చరిత్రదే కీలక భూమిక



ఆధిపత్యం, ఆత్మగౌరవాల మధ్య పోరాటమే ఆధునిక చరిత్ర! ఈ ఆత్మగౌరవ పోరాటమే అన్ని అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరి. ఆధిపత్యంలో ఉన్నవారికి, అజమాయిషీ చలాయించే వారికి చరిత్ర అంటే ఆరోవేలు. అనవసర రాద్ధాంతం. న్యాయమైన ప్రాతినిధ్యం, సమానత్వం, అందరికీ హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో పాటు అన్నింటిలోనూ జనాభా నిష్పత్తి మేరకు వాటా కోరుకునే అస్తిత్వవాదులకు చరిత్ర అంటే ఆయుధం. పోరు పిడికిలి. చైతన్య కేతనం. ధిక్కార స్వరం. తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో 'చరిత్ర' కీలక భూమిక పోషించింది. అందరినీ కదిలించింది. ముందుకు నడిపించింది. ఈ స్ఫూర్తితో తెలంగాణ వైతాళికులు, ఆణిముత్యాలు, వెలుగులు, లబ్ధప్రతిష్ఠులు, విశిష్టవ్యక్తులు, అమరులు, తేజోమూర్తులను ఎందరో పరిశోధకులు, ఔత్సాహికులు, ఉద్యమకారులు తమకు తోచినవిధంగా పరిచయం చేసినారు. ఏండ్లుగా కప్పిపెట్టిన చరిత్రను బుద్ధిజీవులు విప్పి చెప్పినారు. ఈ చరిత్రలో దళిత, బహుజన చైతన్యస్ఫూర్తి ప్రదాతలకు గతంలో కన్నా ఎక్కువ గౌరవం, గుర్తింపు దక్కింది. తెలంగాణ ప్రభుత్వం 2017లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో దున్న ఇద్దాసు, భాగ్యరెడ్డి వర్మ, దైదవేములపల్లి దేవేందర్, గూడ అంజయ్య లాంటి దళిత సాహితీవేత్తల పేరిట స్వాగత తోరణాలను ఏర్పాటుచేయడం అందుకు నిదర్శనం. దీన్ని రాజకీయ కోణంలో కాకుండా పూర్తిగా సాహితీ స్ఫూర్తితో చూడాలి. అప్పుడే విషయం వివరంగా విదితమవుతుంది. అయినప్పటికీ 'సబ్ ఠీక్హై', అంతా 'సవ్యంగానే ఉంది' అని చెప్పలేము. దీనిలోనూ మెరుగైన మార్పులు రావాల్సిన అవసరమున్నది. ఏది ఎట్లున్నప్పటికీ సర్వాయి పాపన్న, పండుగ సాయన్న, తుర్రెబాజ్ ఖాన్, దున్న ఇద్దాసు, రాంజీగోండు, ఎం.ఎల్.ఆదయ్య, వల్తాటి శేషయ్య, భాగ్యరెడ్డి వర్మ, బి.ఎస్.వెంకటరావు, దొడ్డి కొమురయ్య, బందగీ, బండి యాదగిరి, సుద్దాల హనుమంతు, షోయెబుల్లాఖాన్, టి.ఎస్.సదాలక్ష్మి, జె.ఈశ్వరీబాయి, చిట్యాల ఐలమ్మ, చిందు ఎల్లమ్మ, అలిశెట్టి ప్రభాకర్... ఇట్లా కొన్ని వందలమంది తెలంగాణ దళిత, బహుజన విస్మృతులు వెలుగులోకి వచ్చారు.

**ఇంగులం (దళిత అస్తిత్వ వ్యాసాలు)**

సంగిశెట్టి శ్రీనివాస్ సంకలనం నుంచి


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com